ప్రజాశక్తి
ఆదివారం 26 మార్చి 2023 5
శ్రీ సత్యసాయి

పోస్టర్లు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

బిజెపికి బుద్ధి వచ్చేలా 'చలో ఢిల్లీ'

పుట్టపర్తిలో పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

కార్మి, కర్షక విధానాలను అవలంభిస్తూ ఆ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఈ నెల 5న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎవి.నాగేశ్వరరావు, ఆర్‌వి.నరసింహారావులు తెలిపారు. శనివారం నాడు పుట్టపర్తిలోని సిఐటియు కార్యాలయంలో ఛలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక హక్కులను కాలరాసేలా మోడీ ప్రభుత్వం చట్టాలను మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలన్నారు. కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రెండు లక్షల కోట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమ్యన్నింటి పరిష్కారంపై కేంద్రాన్ని నిలదీసేలా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీలో పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, జెడ్పీ.శ్రీనివాస్, శ్రామిక మహిళ నాయకురాలు దిల్షాద్ జిల్.నరసింహులు, లక్ష్మినారాయణ, సాంబశివ, రామకష్ణ, పైపల్లి గంగాధర్, పెడబల్లి బాబా పాల్గొన్నారు.

వ్యవసాయశాఖలో ఏం జరుగుతోంది..!

◆ కొనసాగుతున్న రహస్య విచారణ ◆ బయటకు పొక్కకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖలో ఏమి జరుగుతోందన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వ్యవసాయ శాఖలో ముందు నుంచి అనేక ఆరోపణలు వెల్లువెత్తుతూ వస్తున్నాయి. వాటిపై ఉన్నతాది .కారులను విచారణాధికారులు నియమిస్తున్నారు. ఈ అధికారులు రావడం రహస్య విచారణలు జరపి, వెళ్లిపోవడంతోనే సరిపోతోంది. విచారణ అనంతరం ఎవరిపైనా చరర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అంతక మునుపు జెడిఎ మహిళా ఉద్యోగినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలు రావడమే కాకుండా బాధితులు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో విత్తన కొనుగోళ్లపైనా పెద్దఎత్తున ఆరోపణలొచ్చాయి. దీంతో ఆ అధికారిని వేరే జిల్లాకు బదిలీ చేశారు. దీనిపైనా విచారణకు ఒక అధికారిని నియమించారు. ఆ అధికారి విచారణలో ఏమీ తేల్చారన్నది ఇప్పటికీ తేలని రహస్యంగానే ఉంది. ఆయన తరువాత మరో అధికారి వచ్చి వెళ్లారు. ఆ తరువాత వచ్చిన అధికారిపైనా అదే రకమైన ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందినట్టు సమాచారం. అయితే విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. డబ్బుల పంపిణీలోనూ తేడాలొచ్చి కార్యాలయంలోనే అధికారి ఛాంబర్‌లో కొంతమంది సిబ్బంది ఏకంగా కొట్టుకునే స్థాయి వరకు వెళ్లినట్టు ఆరోపణలొచ్చాయి. తరువాత ఏమీ జరగనట్టు ఎవరికి వారు సర్దిజెప్పేకునే ప్రయత్నం చేశారు. కణేకల్ సీడ్ ఫామ్‌లో కోట్ల రూపాయాలు అవినీతి జరిగినట్టు ఆరోపణలు రావడంతో దీనిపై కమిటీని వేశారు. కమిటీ విచారణలోనూ అవినీతి తేలింది. కోట్లలో అవినీతి జరిగినట్టు తేలినా ఇప్పటి వరకు చర్యలెవరిపైనా లేవు. ఇలా వరుసగా ఒక దాని తరువాత ఒకటి ఆరోపణలొస్తున్నా కేవలం విచారణ కమిటీలకే పరిమితమవుతోంది. దీంతో ఆ శాఖలో ఏమి జరుగుతోందో అన్నది వ్యవసాయ శాఖలో సర్వత్రా చర్చ నడుస్తోంది.

మరోమారు రహస్య విచారణ

తాజాగా శుక్రవారం నాడు కూడా వ్యవసాయ శాఖలో జరుగుతున్న పరిణామాలపై ఒక అధికారి విచారణకు విచ్చేశారు. ప్రధాన కార్యాలయంలో విచారణ చేపడితే విషయం బయటకు పొక్కుతుందన్న ఉద్దేశంతో మరోచోట రహస్య విచారణ చేపట్టారు. ఈ విచారణ ఏ అంశంపై జరిగిందన్న విషయాన్ని ఏ మాత్రం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. విచారణాధికారి సైతం పెదవి విప్పకపోవడం గమనార్హం. ఉద్యోగ బదిలీల్లో నిబంధనలు పాటించడం లేదన్న ఒక అధికారి ఫిర్యాదుపై విచారణ ప్రస్తుతం సాగుతున్నట్టు సమాచారం. ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వులను సైతం ఖాతర్ చేయకుండా మరొకరికి ఆ స్థానంలో నియమించడం పట్ల బాధతుడు ఒకరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ సాగినట్టు ఆ శాఖలో చర్చ సాగుతోంది.



ఆసరా మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

వైఎస్సార్ ఆసరా సాయం

రూ.216.55 కోట్లు: కలెక్టర్

ప్రజాశక్తి-పట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద లబ్ధిదారులకు రూ.216.55 కోట్లు సాయం అందిందని కలెక్టర్ ఎస్.బసంత్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ భవనంలో జిల్లా స్థాయి వైఎస్సార్ ఆసరా నగదు బదిలీ కార్యక్రహాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28,127 సంఘాల్లోని 2,77,574 మంది సభ్యులకు రూ.216.55 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ నళిని, పుడా వైస్ ఛైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీలక్ష్మి, డీఆర్డీఏ పీడీ నరసయ్య, రంగే గౌడ మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ అధికారిణులతో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

మరింత చేరువగా 'అంగన్‌వాడీ' సేవలు : కలెక్టర్

పుట్టపర్తి రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. శనివారం స్థానిక జిల్లా, శిశు సంక్షేమ సాధికారిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ఐసిడిఎస్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా బాలామృతం, గుడ్లు, పాలు, వైఎస్ఆర్ కిట్లు, లబ్ధిదారులకు సరిగా అందుతున్నాయా.. లేదా.. అని వి షయం క్షుణ్ణంగా ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. ముఖ్యంగా విద్యా ర్థుల, ఎత్తు బరువు ఎప్పటికప్పుడు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చే సేందుకు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒలు శాంత, లక్ష్మి, రెడ్డి రమణ మ్మ, అనురాధ, సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు బ్లాక్ కో ఆర్డినేటర్లు, ఐసిడిఎస్ పీడీ కార్యాలయ సూపర్‌వైజర్ ఉమామహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పేదలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

మడకశిర రూరల్ : పేదలపై వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే ఈరన్న విమర్శించారు. శనివారం మండల పరిధిలోని సి.కొడగేపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ఎన్నో ఏళ్లుగా పూరి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నామని, ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈరన్న మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్షంలో ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, తమ అధినే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కాలనీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరుణ ఆదినారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రకాష్, టిడిపి రైతుసంఘం హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి రాజగోపాల్, నాయకులు రామకృష్ణ, నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిసెల్లో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

న్యాయవ్యవస్థపై తప్పుడు ప్రచారం తగదు

ప్రజాశక్తి-కదిరి టౌన్

గోవుల పరిరక్షణ ముసుగులో న్యాయ వ్యవస్థపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం బాధాకరమని కదిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు అన్నారు. సోషల్ మీడియా వేదికగా తిరుపతికి చెందిన మేడా లోకేష్ అనే వ్యక్తి దుష్ప్రచారం చేయడంతో కదిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం కదిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల 28న తనకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుబడిన 41 పశువులను కదిరి కోర్టు కష్టడికి ఇచ్చినందున ఆ పశువులకు సంబంధించిన కడప జిల్లాకు చెందిన రైతులు న్యాయవాది సురేంద్ర ద్వారా కోర్టుకు విన్నవించారన్నారు. కోర్టు విచారణ చేసి పరిశీలించిన అనంతరం సంబంధిత రైతులకు అప్పగించిందన్నారు. అయితే వారం రోజుల తర్వాత అఖిలభారత న్యాయ పరిరక్షణ చైతన్య సమితి పేరు మీద తిరుపతికి చెందిన మేడా లోకేష్ అనే వ్యక్తి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా మొలకలచెరువు వినాయక్‌నగర్‌కు చెందిన బత్తల వెంకటరమణ కుమారుడైన బత్తల సదాశివతో పాటు మరికొంతమంది కదిరి కోర్టు వారికి అభ్యంతరం తెలుపుతూ అర్జీ ఇచ్చారన్నారు. గోవులు లేకున్నా గోరక్షణ పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వారిచ్చిన అర్జీలో కదిరి కోర్టు వారి ప్రతిష్టకు భంగం కలిగేలా ఆరోపణలు ఉన్నందున కోర్టు వారు తమ సూపరింటెండెంట్ ద్వారా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతో మేడా లోకేష్, సదాశివ, బసవరాజు కలిసి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి అఖిలభారత న్యాయ పరిరక్షణ సమితి పేరుతో ఉన్న ఫేస్‌బుక్‌లో న్యాయవాది సురేంద్రను బెదిరిస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కావున వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు న్యాయవాది సురేంద్రకు భద్రత కల్పించాలని కోరారు.

వైసిపి పతనం ఖాయం

◆ ప్రజలు ఆ పార్టీని తిరస్కరిస్తున్నారు..
◆ ఎమ్మెల్సీ ఎన్నికలే ఇందుకు నిదర్శనం
◆ యువగళం పాదయాత్రలో నారా లోకేష్

సమస్యలు పరిష్కరించాలని నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి పతనం ఖాయం అని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన యువగళం పాదయాత్ర ఉగాది మూడు రోజుల విరామం తర్వాత శనివారం నాడు మొదలైంది. 50వ రోజు ఓబుళదేవరచెరువు మండలంలో యాత్ర కొనసాగింది. శనివారం ఉదయం వణుకువారిపల్లి నుంచి యాత్ర ప్రారంభం అయ్యింది. అక్కడి నుంచి గాజుకుంట్లపల్లి, వైఎస్సార్ సర్కిల్, ఓబుళదేవచెరువు మీదుగా వేమారెడ్డిపల్లి గ్రామం వరకు పాదయాత్ర కొనసాగింది. సాయంత్రం వేమారెడ్డిపల్లి గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. గాజుకుంట్లపల్లి వద్ద వేరుశనగ పంటను పరిశీలించారు. పంట చేతికందక తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. ఓబుళదేవచెరువులో ముస్లిం మైనార్టీలతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడి నుంచి సున్నంపల్లి క్రాస్ విడిది కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో లోకేష్‌కు టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఆయా ప్రాంతాల్లో రైతులు, ప్రజలు వారి సమస్యలను వినతిపత్రాల ద్వారా లోకేష్ దృష్టికి తీసకెళ్లార. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై జనం విసిగిపోయారన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో జగన్ ఇంటికి వెళ్లక తప్పదని జోస్యం చెప్పారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను పట్టభద్ర ఓటర్లు ఛీకొట్టారని తెలిపారు. ఇక ఎమ్మెల్యేల కోటాలో 23 ఓట్లతో టిడిపి వైసిపిని ఓడించడం దేవుని స్క్రిప్ట్ అని పునరుద్ఘాటించారు. బలం లేకున్నా 7 ఎమ్మెల్సీ స్థానాలను గెలవాలన్న అత్యాసతో ముఖ్యమంత్రి భంగపడ్డారని ఎద్దేవా చేశారు. గెలవలేని స్థానంలో ఒక బిసి అభ్యర్థిని పోటీలో నిలబెట్టి ఆయన్ను బలిపశువును చేశారన్నారు. బిసిల నమ్మకద్రోహి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. యువగళం పాదయాత్రకు వస్తున్న జనాన్ని చూసి వైసిపి నేతల్లో వణుకు మొదలైందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని వర్గాల వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, టీడీపీ నాయకులు బోయపల్లి శివారెడ్డి, నిజాం, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, డాక్టర్ పొగాకు జాకీర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, వెంకటరంగారెడ్డి, కంచి సురేష్, గంటా శ్రీనివాసులు, చికెన్ షాను, అంజినప్ప, ఆరీఫ్‌ఖాన్, షబ్బీర్, అంజన రెడ్డి, నారపరెడ్డి, కుమార్ రాయల్, సౌదీ నాగరాజు, సుధాకర్, ఎద్దుల కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం స్వామి, అబ్బ్యూ హుస్సేన్, వైదేహి, మస్తానమ్మ పాల్గొన్నారు.

యువగళంలో నారా రోహిత్

లోకేష్ యువగళం పాదయాత్రలో ఆయన సోదరుడు, సినీహీరో నారా రోహిత్ పాల్గొన్నారు. లోకేష్‌తో కలిసి నడిచారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్తేజిత పరుస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు నారా రోహిత్‌తో సెల్ఫీలు దిగారు.

యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి నడుస్తున్న సినీ హీరో నారా రోహిత్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

ఈనెల 26న పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం రెడ్డిచెరువుకట్టకు రానున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గోరంట్ల మండలం రెడ్డి చెరువు కట్ట నుంచి పాదయాత్ర ప్రారంభమై పెనుకొండ మీదుగా కియా మోటార్స్, గుట్టూరు వరకు సాగుతుందన్నారు. మార్చి 30వ తేదీ వరకు దాదాపు నాలుగు రోజులు నియోజకవర్గంలో పాదయాత్ర సాగనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 27న గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున టిడిపి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పార్థుయాదవ్, సాయికిరణ్, హరీష్, షబ్బీర్ బాషా, నరేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

పెనుకొండలో పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న సవితమ్మ

గోరంట్ల మండలంలో పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న బికె పార్థసారథి

ఏర్పాట్లు పరిశీలన

పాదయాత్రలో భాగంగా మండలంలోని కియా కార్ల పరిశ్రమ వద్ద ఏర్పాట్లను టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుబ్బరాయుడు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే అలాగే టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ యువగళం బహిరంగ సభ, పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ యువతరం అభ్యున్నతి కోసం నారాలోకేష్ పాదయాత్ర చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచి సూర్యనారాయణ, ఆడదాకులపల్లి మాజీ సర్పంచి ప్రసాద్, త్రివేంద్రనాయుడు, వాసుదేవరెడ్డి, మణికంత, భార్గవరెడ్డి పాల్గొన్నారు.

గోరంట్ల : ఈనెల 26న టిడిపి రాష్ట్ర జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్ర అడుగుపెట్టనున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోమశేఖర్, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు జయరాం, గంగంపల్లి నరసింహులు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

28న కౌలు రైతుల రాష్ట్ర సదస్సు

ఎపి రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఈనెల 28న విజయవాడలోని దాసరి భవన్‌లో నిర్వహించనున్న కౌలురైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం కాటమయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎఐటియుసి కార్యాలయంలో ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలురైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి అందజేస్తున్న పథకాలను వారు నోచుకోవడం లేదన్నారు. కావున వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అంతేగాకుండా డబుల్ ఫైనాన్స్ పేరుతో సున్నా వడ్డీ పంట రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా కింద రూ.13,500 వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 28న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కెవి చలపతి, జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, జిల్లా నాయకులు సోమశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప, పెద్దన్న, ఎఐటియుసి నాయకులు ఆదెప్ప, సత్యప్ప, ముసలప్ప, పుల్లన్న, గంగన్న, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ముందుకురావాలి

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటి రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

నిరుద్యోగ యువతీ, యువకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపన కోసం ముందుకొస్తే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద నిరుద్యోగులకు రుణాలు అందించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటి రెడ్డి తెలిపారు. శనివారం హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘం వ్యాప్తంగా మెప్మా ఆర్‌పిలు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు వారి సంఘాల ద్వారా చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. వారంతా మీతో పాటు మీ చుట్టుపక్కల ఉన్న నిరుద్యోగ యువకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపన కోసం ముందుకొవచ్చే వారికి వివరించి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే పెట్టుబడిలో 35 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. తయారీ రంగంలో ప్రాజెక్టు గరిష్ట పరిమితి రూ. 50 లక్షలు, సేవారంగంలో రూ.20 లక్షల వరకు ఉంటుందన్నారు. ఇందులో లబ్ధిదారుల వాటా 5 నుండి 10 శాతం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ అధికారులు సురేష్‌బాబు, దేవేంద్రకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ కోటి రెడ్డి


విగ్రహ ప్రతిష్ట పూజలు చేస్తున్న దృశ్యం

ఘనంగా శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన

గోరంట్ల : మండలంలో పూలచెట్లపల్లి గ్రామంలో శనివారం శ్రీరామ ఆలయంలో విగ్రహ ప్రతిష్టను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్పంచి సువర్ణ, అశ్వర్థరెడ్డి కుటుంబ సభ్యులు హోమాలు, విగ్రహ ప్రతిష్ట కార్యాక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

చెన్నేకొత్తపల్లి : ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ సూర్యప్రకాష్, డైరెక్టర్స్ పరమేశ్వరరెడ్డి నంగి, రాజశేఖర్ ఆర్థిక సహకారంతో శనివారం స్థానిక జడ్పీహెచ్ఎస్ న్యామద్దల పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వచ్చేనెల 3న పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు భయాందోళనలు వీడి ధైర్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్టు సభ్యులు కేశగాళ్ల రంజిత్‌కుమార్, అడ్డ నారాయణస్వామి, న్యామద్దల వైస్‌సర్పంచి రామకృష్ణారెడ్డి, హెచ్ఎం రామచంద్ర, యుటిఎఫ్ నాయకులు గడ్డం రామ్మోహన్, నబి పాల్గొన్నారు.

నారా లోకేష్ దృష్టికి చేనేతల సమస్యలు

ధర్మవరం టౌన్ : త్వరలో నియోజవర్గానికి రానున్న యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ దృష్టికి చేనేతల సమస్యలను తీసుకెళ్లనున్నట్లు చేనేత సంఘం నాయకులు తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేనేత సమస్యలను వినతిపత్రం రూపంలో లోకేష్‌కు సమర్పించేందుకు కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రం రూపంలో లోకేష్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి తొగటవీర క్షత్రియ జిల్లా అధ్యక్షుడు పరిశే సుధాకర్, నియోజకవర్గ తొగటవీర క్షత్రియ కమ్యూనిటీ సభ్యులు, చేనేత సంఘం సీనియర్ నాయకులు శిలామూర్తి, బీరే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి ఉచిత వక్త శిక్షణ శిబిరం

కొత్తచెరువు : స్టూడెంట్స్, టీచర్స్, ఏడ్యుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నాయకత్వంలో ఏప్రిల్ 8, 9వ తేదీల్లో విజయవాడలో ఉచిత వక్త శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు స్టెప్ రాష్ట్ర సమితి సభ్యుడు సోదినపల్లి రామాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువకుల్లో ఉన్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికి తీయడమే స్టెప్ ప్రధాన ఉద్దేశమన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా ఆత్మన్యూనత భావాలను పోగొట్టి, ఆత్మవిశ్వాసం నింపనున్నట్లు వివరించారు. మంచి సమాజం నిర్మించాలనే లక్ష్యంతో స్టెప్ ఏర్పడిందని తెలిపారు. ఈ అవకాశాన్ని మంచి వక్త లుగా మారాలని కోరుకునే వారు ఉపయోగించుకోవాలని కోరారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

రొద్దం : మండలంలోని హిందుపురం దారిలో ఉన్న జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి సంవత్సరం 94 మంది విద్యార్థులకు 92మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు హాజరు కాలేదని తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

In the Court of the Senior Civil Judge:Penukonda
Insolvence Peititon.1/2020

Between:
K.Hanumantha Reddy ...Petitioner
V/s
V.S.Suryanarayana Reddy and others ...Respondants
To,
R36: A.Venkatesh S/o A.Venkataramappa, Kotlapalli, Puttaparthy Mandal, Sri Satya Sai District.

పై అర్జీలో అర్జీదారుడు పై కోర్టులో 36వ ప్రతివాది అయిన మీపై ఐ.పి.1/2020 దాఖలు చేసివున్నాడు. కావున మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ 28-03-2023వ తేదీన ఉదయం 10.30 గంllలకు వాయిదాకు హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవచ్చును. లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:28-03-2023.

జి.దయానందరెడ్డి
వాదితరపు న్యాయవాది
పెనుకొండ.

రాజశ్రీ కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.17/2021

Between:
షేక్ కరీమున్నీసా W/o పి.మహబూబ్ ఖాన్, డోర్‌నెం.1-126ఎ, మెయిన్ రోడ్, గాండ్లపెంట గ్రామం మరియు పోస్టు, గాండ్లపెంట మండలము, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
V/s
షేక్ సుబాన్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

1వ ప్రతివాదికి దావా సమను

పై దావాలో 1వ ప్రతివాది అయిన షేక్ సుబాన్ S/o షేక్ ఖాసీం సాబ్, డోర్‌నెం.4-134, గాండ్లపెంట గ్రామం మరియు పోస్టు, గాండ్లపెంట మండలము, శ్రీ సత్యసాయి జిల్లా. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు నిమిత్తం పై కోర్టులో 04-04-2023వ తేదికి వాయిదా వేసినారు. వాయిదా తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ ఉత్తర్వు పొంది వకీలు ద్వారా తప్పని సరిగా హాజరుకావలెను. అట్లు హాజరుకాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది:04-04-2023
స్థలం:కదిరి

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

కె.సుబ్బరాజుగుప్తా, బియస్సీ, బి.ఎల్.
వాదిపరం న్యాయవాది
కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

'యువగళం'తో వైసిపికి కరువైన నిద్ర

మాజీమంత్రి పరిటాల సునీత - పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసిపి నాయకులకు నిద్ర లేకుండా పోతోందని మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈనెల 30న సాయంత్రం పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు వైపుగా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలంలోకి లోకేష్ యాత్ర ప్రవేశించనున్న నేపథ్యంలో శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల రూట్‌మ్యాప్ ఖరారైన నేపథ్యంలో ఎక్కడెక్కడ బస చేయాలి.. ఏఏ గ్రామాల మీదుగా పాదయాత్ర సాగాలి.. అన్న అంశాలపై స్థానిక నాయకులతో చర్చించారు. పాదయాత్ర ప్రారంభమైన రోజు నుంచి వచ్చే వారికోసం తాగునీరు, భోజన సౌకర్యాలపై స్థానిక నాయకులతో చర్చించారు. అలాగే బస చేసే ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 31వ తేదీన చెన్నేకొత్తపల్లి నుంచి నాగసముద్రం గేటు మీదుగా ధర్మవరం వైపు పాదయాత్ర సాగనుందన్నారు. చిత్తూరు జిల్లాకు మించిన జనాధరణతో శ్రీ సత్యసాయి జిల్లాలో పాదయాత్ర సాగుతోందన్నారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో భారీస్థాయిలో ప్రజలు పాల్గొంటున్నారన్నారు. దీనికితోడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస విజయాలతో టిడిపికి మరింత ఉత్సాహం వచ్చిందన్నారు.

పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్

భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విభిన్న ప్రతిభావంతులకు చిన్న చిన్న అవయవాల లోపాలు ఉన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలిన జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఆనంద్‌బాబు సూచించారు. శనివారం స్థానిక బధిర పాఠశాల ఆవరణలో ఆరు మండలాల దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు ఎంపిక కోసం ఎంఇఒ వెంకట రమణ నాయక్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది దివ్యాంగులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. దీంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. దివ్యాంగుల్లో ఎక్కువ జ్ఞాపకశక్తి, తెలివితేటలు ఉంటాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఎంతోమంది దివ్యాంగులు ప్రభుత్వ ఉద్యోగులుగా, జిల్లా అధికారులుగా స్థిరపడ్డారన్నారు. ఆడపిల్లలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఉన్నాయన్నారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ చిన్నతనంలోనే పిల్లల్లో వికలాంగత్వాన్ని గుర్తించి ఆయా లోపాలకు సంబంధించిన ఆపరేషన్లను చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఆరు మండలాల నుంచి హాజరైన దివ్యాంగ విద్యార్థులకు ఏఏ ఉపకరణాలు (పరికరాలు) అవసరమో గుర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఆరు మండలాల దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న విజయలక్ష్మి ఫౌండేషన్

ప్రజాశక్తి-కదిరి టౌన్

అన్నా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలు

బంగారు కృష్ణమూర్తి

బంగారు కృష్ణమూర్తి స్థాపించిన విజయలక్ష్మి ఫౌండేషన్ పేదల కడుపు నింపుతోంది. పేదలకు కూలీలు, భవన నిర్మాణ కార్మికులకు రూ.5కే భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మున్సిపల్ కేంద్రాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను తొలగించింది. దీంతో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ నేతృత్వంలో వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టిడిపి నాయకుడు బంగారు కృష్ణమూర్తి విజయలక్ష్మి ఫౌండేషన్ ఏర్పాటు చేసి కదిరిలోని హిందూపురం రోడ్డు గొల్లమ్మ మండపం వద్ద ఏర్పాట్లను చేశారు. ఈనేపథ్యంలోనే లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రం కదిరికి చేరడంతో ఆయనతో ప్రారంభించారు. దీంతో రోజుకి రూ.వెయ్యి మంది దాకా క్యాంటీన్ ద్వారా కడుపు నింపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం పూర్తి వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో చుట్టుపక్కల మండలాల నుంచి రోజు వేలాదిమంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం కదిరికి వస్తుంటారన్నారు. వారందరికీ పట్టెడన్నం పెట్టాలనే ధృడ నిశ్చయంతో విజయలక్ష్మి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మధ్యాహ్నం అన్నం, పప్పుకూర, రసం, పెరుగు తాలింపుతో కూడిన భోజనం అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి సహకరిస్తే మూడు పూటలా అన్నం పెడతామని తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-హిందూపురం

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ల మీద వారిని నిలబెట్టి జీవనోపాధి మెరుగుపరించేందుకు సిఎం జగన్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. వైఎస్ఆర్ ఆసరా 3వ విడత మొత్తాన్ని సిఎం జగన్ శనివారం ఖాతాల్లో జమ చేశారు. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, మెప్మా మహిళలతో కలిసి వర్చువల్ కార్యక్రమం ద్వారా సిఎం జగన్ ప్రసంగాన్ని విన్నారు. అనంతరం హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా మూడవ విడత విడుదలైన రూ.13.68 కోట్లు 1699 మహిళా సంఘాల్లో 16925 మంది మహిళల ఖాతలకు జమ చేశారు. తర్వాత మహిళలకు డబ్బుల పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఒ హరినాథ్ రెడ్డి, సిఒలు, ఆర్‌పిలు, మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : సిఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేస్తూ మహిళలకు అండగా ఉంటున్నట్లు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తెలిపారు. సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్ఆర్ ఆసరా మూడవ విడుత ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని శనివారం స్థానిక మున్సిపాల్ కార్యాలయంలో వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు అండగా నిలుస్తున్నారన్నారు. సమాజంలో గౌరవం పెరిగే విధంగా మహిళలు సొంత కాళ్లపై నిలబడేందుకుచ, ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు జగనన్న ప్రభుత్వం అండగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా మూడవ విడత శనివారం 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 7894169 మంది అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో రూ.6419.89 కోట్లు ఏలూరు జిల్లా దెందులూరు నుండి బటన్ నొక్కి జమ చేసినట్లు తెలిపారు. నేటి నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరిగే వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ప్రతి మహిళా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాండ్లపెంట : సిఎం జగన్ మూడో విడత ఆసరా మొత్తాన్ని అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఐకెపి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం సూర్యనారాయణ మాట్లాడుతూ మండలానికి దాదాపు రూ.1.99 కోట్ల మూడో విడత ఆసరా జమ కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు మోహన్‌రెడ్డి, చెన్నకేశవులు, వరప్రసాద్, షాకీర్, బాబ్జాన్, అకౌంటెంట్ జానకి, మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్యారాణి, కార్యదర్శి శైలజాకుమారి, మహిళా సంఘాలు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మహిళల ఆర్థికాభివృద్ధికి సిఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారనిఎంపిపి గజ్జల వెంగళరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దంపెట్ల సచివాలయంలో సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్ఆర్ ఆసరా మూడవ విడుత ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం మహిళా సంఘా సభ్యులు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దంపెట్ల సర్పంచు కరుణాకరనాయుడు, ఎపిఎం సుదర్శనరాజు, సిసిలు, విఒఎలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక ఆర్‌బికె కార్యాలయంలో సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్ఆర్ ఆసరా మూడవ విడుత ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని స్థానిక సంఘాల సభ్యులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామారావు, వెలుగు ఎపిఎం ముత్యాలప్ప, ఆదర్శ మండల సమైఖ్య మండల అధ్యక్షురాలు తిప్పమ్మ, వెలుగు సీసీ శ్రీధర్, మోపురుగుండు, సింగేపల్లి, గ్రామాలకు సంబంధించిన ఈసీ మెంబర్లు, యానిమేటర్లు సుజాత, నాగరాజు, సురేష్, రంగదామప్ప, శివన్న, వివిధ సంఘాల సభ్యులు. పాల్గొన్నారు.

ఫలితాలు దేనికి సంకేతం?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. సాధారణంగా ఎన్నికలు జరిగితే వచ్చే మార్చి నాటికి అసెంబ్లి, లోక్‌సభకు ఎన్నికలు జరుగనున్నాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవనుంది. ఈ ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందు మండలి ఎన్నికలు జరిగాయి. అందులో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు గత వారంలో వెలువడ్డాయి. ఉపాధ్యాయ ఎన్నికల్లో వైసిపి బలపరచిన అభ్యర్థి రామచంద్రారెడ్డి గెలుపొందారు. పట్టభద్రుల ఎన్నికల్లో నువ్వా..నేనా అన్నట్టుగా సాగిన ఎన్నికల్లో చివరకు టిడిపి విజయం సాధించింది. ఈ విజయంపై వైసిపి నాయకులు అనేక ఆరోపణలు చేస్తున్నారు. ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయంటూ అభ్యర్థి వెన్నపూర రవీంద్రరెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలు ఆరోపిస్తున్నారు. అయితే ఇతర నాయకులెవరూ దీనిపై ఎటువంటి స్పందన వినిపించలేదు. కాకపోతే ఈ ఫలితాలు ఒకరంగా వైసిపిలో అంతర్మథనంఠ పడేశాయి. 2019 నుంచి అన్ని ఎన్నికల్లోనూ ఎదురులేని విజయాలు సాధిస్తూ వచ్చింది. ఈ ఎన్నికల్లోనూ తిరుగులేని విజయం సాధిస్తామన్న ధీమాతో ఎన్నికల ముందు వరకు ఉంది. ఈ మేరకు ఎన్నికల్లో గెలుపు కోసం అవసరమైన అన్ని రకాల ప్రయత్నాలు సైతం చేసింది. అధికార బలంతోపాటు, ధనబలాన్ని ప్రయోగించింది. కాని ఫలితాలు మాత్రం భిన్నంగా రావడం అందరినీ విస్మయపరిచింది. ఈ ఫలితాలు దేనికి సంకేతమన్న ఆలోచనలోనూ నేతలు పడ్డారు. ఈ ఫలితాలను ఒకరకంగా ఎన్నికల ముందు జరిపే శ్యాంపుల్ సర్వేలా భావించాలా లేక ఏ రకంగా ఫలితాలను చూడాలో అంతుబట్టని విధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా సంక్షేమ పథకాలపైనే నమ్మకం పెట్టుకుని ఇంతకాలం ఉంటూ వచ్చిన వారికి ఈ ఫలితాలు ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. మరో ఏడాదిలోపు సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి తిరిగి తమ స్థానాలను పదిలం చేసుకోవడానికి ఏ రకంగా వ్యవహరించాలన్న కసరత్తులు చేయాలన్న ఆలోచనల్లోనూ పడ్డట్టు కనిపిస్తోంది. ఇకపోతే ఈ ఫలితాలు నిరాశతో నాలుగేళ్లుగానున్న టిడిపి శ్రేణుల్లో మాత్రం కొంత ఉత్సహాన్ని నింపిందనే చెప్పవచ్చు. పెద్దగా ఆశల్లేకుండానే బరిలో దిగినప్పటికీ వచ్చిన ఫలితాలు ఆశాజనకంగా రావడంతో నేతల్లో ఉత్సహం కనిపిస్తోంది. ఇదే సమయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశించింది. ఈయాత్రను జయప్రదం చేసేందుకు మరింత ఉత్సహంగా ముందుకు కదులుతున్నారు. మొన్నటి వరకు వరుస పరాజయాలతో నిరాశలోనున్న పార్టీ శ్రేణుల్లో ఇప్పుడు జోష కనిపిస్తోంది. ఈ ఫలితాలు రాబోయే ఎన్నికల్లో తమకు సానుకూలంగా ఉన్నట్టు కనిపిస్తోందని చెబుతున్నారు. ఏది ఏమైన మండలి ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి ఒక హెచ్చరికలాగా ఉన్నాయన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. ఒకవైపు ఉద్యోగులు, మరోవైపు నిరుద్యోగులు ప్రభుత్వం పట్ల వ్యతిరేకంగా ఉన్నారన్నది స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు. రాయలసీమలోని ఆరు జిల్లాల పరిధిలో 2.45 లక్షల మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఇంత పెద్దఎత్తున ఒక అభిప్రాయాన్ని తెలియజేసినట్టు స్పష్టమవుతోంది. ఈఫలితాలను విశ్లేషించుకుని అధికార పార్టీ తగిన జాగ్రత్తలు పాటించకపోతే రాబోయే రోజుల్లో మరింత నష్టాన్ని చవిచూడక తప్పదంటున్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలి

కలెక్టర్ బసంత్‌కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాలంటీర్లకు ముందుగా అవగాహన కల్పించి నిరుద్యోగులకు కరపత్రాలు అందే విధంగా చూడాలన్నారు. పరిశ్రమ స్థాపనకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. జిల్లాకు కేటాయించిన స్టాండప్ ఇండియా లక్ష్యాలను చేరుకునే విధంగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పరిశ్రమల అభివృద్ధి పాలసీ 2022-23కు సంబంధించి 14 మంది లబ్ధిదారులకు సబ్సిడీ అందించే ప్రతిపాదనలను కమిటీ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, పర్యావరణ అధికారి శంకరరావు, విద్యుత్ శాఖ డిఇ మోసెస్, జోనల్ మేనేజర్ మురళీమోహన్, లీడ్ బ్యాంకు మేనేజర్ సాయినాథ్‌రెడ్డి, జిల్లా ఫైర్ శాఖ అధికారి శంకరప్రసాద్, సంబంధిత అధికారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం విక్రేత అరెస్టు

రొద్దం : కర్ణాటక మద్యం విక్రయస్తున్న మహిళను అరెస్టు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మండలంలోని ఆర్.లోచర్ల గ్రామానికి చెందిన బోయ రామాంజినమ్మ కర్ణాటక నుంచి మద్యాన్ని తీసుకొచ్చి అమ్మేది. ఈనేపథ్యంలో పక్కాగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి నిందితురాలిని అరెస్టు చేయడంతోపాటు 26 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమేదార్ నాగరాజు, పోలీసులు రాజరాజేశ్వరి, శ్రీనివాసులు, పాల్కొన్నారు.

కోట ప్రాంతంలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-హిందూపురం

కోట ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలోని 28వ వార్డు కోట ప్రాంతంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథంతో ఆ ప్రాంత ప్రజలకు శనివారం ఉచిత వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వివిధ ధీర్ఘ కాలిక రోగులు, ఇతర రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు శివకుమార్, జెపికె రాము, సయ్యద్ నజీర్ ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర, చిల్లాబొట్టు కిష్ట, పోతుకుంట లక్ష్మన్న మాట్లాడుతూ వాల్మీకుల చిరకాల సమస్య అయిన ఎస్టీ పునరుద్ధరణపై సిఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయడం సంతోషకరమన్నారు. అయితే 2017లోనే టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఈ బిల్లుకు కేబినేట్ ఆమోదం పొంది అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. అప్పట్లో బిల్లులోని అంశాలను కొన్ని సవరణ చేసి తిరిగి బిల్లు పంపమని ఎపికి పంపిస్తే మూడేళ్లుగా వైసిపి ప్రభుత్వం తొక్కి పెట్టి ఇప్పుడు ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికి సిఫారసు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాల్మీకులు సంగాల బాలు, మంజు, టైలర్ గోపాల్, జంగం నరసింహులు, బోయ రవిచంద్ర, పూజా మొబైల్ సాయి, బొట్లు కిష్ట, జంగం సాయి, తదితరులు పాల్గొన్నారు.

వారపుసంత వేలం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం కార్యాలయంలో వారపు సంత, బస్టాండ్ లోడింగ్, అన్‌లోడింగ్‌కు శనివారం వేలంపాట నిర్వహించారు. వారపు సంత రూ.3,93,500కు షేక్ హిదైతుల్లా, బస్టాండ్‌ను రూ.1,90,500కు ఎం.ఆరీఫ్ వేలం పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి రాజశేఖర్, సర్పంచి గోవిందు, సెక్రటరీ రెడ్డి ప్రకాష్, రామలింగారెడ్డి, ఉప సర్పంచి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వరలక్ష్మి బాయి, వర్ష, ధనుశ్రీ ఎంపికయ్యారన్నారు. వీరికి నాలుగు సంవత్సరాలు పాటు రూ.12 వేల ఉపకార వేతనం రానున్నట్లు తెలిపారు.

మడకశిర : పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తేజస్విని, అమృత, వర్షిణితోపాటు వైబి హళ్లి పాఠాశాలలో చదువుతున్న బాబు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు జ్యోతిర్మయి, గీతావాణి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజినమ్మ, ఆదిలక్ష్మి, చంద్రకళ, లక్ష్మీదేవి, పాఠశాల ఛైర్మన్ దుర్గమ్మ, వైస్‌ఛైర్మన్ అంజాద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకెళ్లాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న డిఇఒ మీనాక్షి

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే విజయం వరిస్తుందని డిఇఒ మీనాక్షి సూచించారు. శనివారం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలన్నారు. అప్పుడు మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరుప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, పాఠశాల హెచ్ఎం మేరీకుమారి, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ లావణ్య, వైస్‌ఛైర్మన్ ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనుల ద్రోహి సిఎం జగన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జగన్ ప్రభుత్వం ఇతరుల కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి గిరిజనుల ద్రోహిగా మారాడని గిరిజన జాతి హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిలాల్‌నాయక్ విమర్శించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం సరైంది కాదన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర దేశంలో గిరిజనులు ఇంకా వెనుకబడే ఉన్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో గిరిజనుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్ నాయక్, గౌరవాధ్యక్షుడు అంజినాయక్, జిల్లా, మండల నాయకులు శ్రీనునాయక్, బాబునాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-పరిగి

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకునే విద్యనభ్యసిస్తే లక్ష్యాలను నెరవేర్చుకుంటారని చిత్తూరు అడిషనల్ ఎస్పీ తిప్పేస్వామి సూచించారు. శనివారం మండలంలోని కొడిగెనహళ్లి ఎపిఆర్ఎస్ పాఠశాల స్కూల్ డే నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థి దశకు జీవితానికి పునాది లాంటిదన్నారు. ఈ దశలో మరింత కష్టపడి చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దివ్య ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ప్రతి సంవత్సరం వందశాతం ఫలితాలతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీధర్‌బాబు, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వేసవి ప్రారంభమైన నేపథ్యంలో వడదెబ్బ, జ్వరం, వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ జ్యోత్స్న సూచించారు. శనివారం మండల పరిధిలోని పెడపల్లి తండా, మార్లపల్లి గ్రామాల్లో పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పర్యటించారు. ఇందులో భాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య తోపాటు వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ నగేష్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, గోపీ, ఎంఎల్‌హెచ్‌పిలు రాధా, విజయభాస్కర్, ఆరోగ్య కార్యకర్తలు శివ, అజీజ్‌ఖాన్, సుస్మిత, రాధమ్మ, ఆశా కార్యకర్తలు నాగరత్నమ్మ, పద్మావతి, వాణీబాయి, రత్నమ్మ, మహేశ్వరి, 104 సిబ్బంది లక్ష్మీపతి, మోహన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

చిన్న పిల్లల వైద్యులు వెంకటరమణ

ప్రజాశక్తి-హిందూపురం

గత ఐదు సంవత్సరాలుగా పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి తరపున దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు ప్రజల దాహార్తి తీర్చడానికి డాక్టర్ రవి శంకర్, వారి మిత్ర బృందం ముందుకు రావడం అభినందనీయమని చిన్న పిల్లల వైద్యులు వెంకటరమణ అన్నారు. శనివారం సూగూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి మోహన్, రామాంజి, చంద్ర, వెంకటేష్, అంజన్ రెడ్డి, భగిరథ నాగరాజు, నవీన్, బసప్ప, తదితరులు పాల్గొన్నారు.